ఎదులాపురం: క్యాంపు కార్యాలయంలో జాతీయ గీతాలాపన చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ సోయం బాపురావు

ఎదులాపురం : పోలీస్ క్యాంపు కార్యాలయంలో జాతీయ గీతాలాపన చేస్తున్న ఎస్పీ గౌష్ ఆలం

బోథ్: క్యాంపు కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

త్రివర్ణ శోభితం

- ఊరూరా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు

ఎదులాపురం, జనవరి 26 : జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్ రాహుల్ రాజ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ గీతాలాపన చేసి, పోలీసుల గౌరవందనం స్వీకరించారు. ఎస్పీ క్యాంప్, పోలీస్ ముఖ్య కార్యాలయంలో ఎస్పీ గౌష్ ఆలం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్, రిమ్స్‌లో డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, జిల్లా పంచాయతీ కార్యాలయంలో డీపీవో శ్రీనివాస్, ఐసీడీఎస్, సఖీ కేంద్రంలో జిల్లా సంక్షేమాధికారి మిల్కా, సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ అభివృద్ధి శాఖ అధికారి రాజలింగు, రవాణా శాఖ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ పుష్పాల శ్రీనివాస్, మైనార్టీ కార్యాలయం, వసతి గృహం ఆవరణలో సంక్షేమాధికారి రాథోడ్ రమేశ్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో జిల్లా అధికారి పుల్లయ్య, ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఈడీ శంకర్ జాతీయ జెండాను ఎగురవేశారు.

ఎదులాపురం, జనవరి 26 : శాంతినగర్‌లో, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, లారీ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి జోగు రామన్న జాతీయ జెండాను ఎగురవేశారు. గాంధీచౌక్‌లో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బస్టాండ్ ఎదుట అంబేద్కర్ మెమోరియల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ నగేశ్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎదులాపురం, జనవరి 26 : గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీ సోయం బాపురావుతో పాటు ఎమ్మెల్యే పాయల్ శంకర్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు, కౌన్సిర్లు పాల్గొన్నారు. అలాగే నేతాజీచౌక్‌లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. డాక్టర్ సుమలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. శాంతినగర్‌లో దివంగత సీఆర్ఆర్ నివాసంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, మున్నూరు కాపు సంఘం భవనంలో అధ్యక్షుడు కాళ్ల విఠల్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు బాపునే నగేశ్, భుక్తాపూర్‌లోని మహాప్రజ్ఞ బుద్ధ విహార్‌లో భారతీయ బౌద్ధమహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞాకుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా గౌతమబుద్ధుడు విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలు సమర్పించారు. అలాగే అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు, సభ్యులు, పాల్గొన్నారు. సుందరయ్యనగర్ అంగన్‌వాడీ కేందం-1లో పిల్లలు, వారి తల్లి దండ్రులతో పూలు చల్లుతు ర్యాలీ తీశారు.

ఎదులాపురం: జాతీయ గీతాలాపన చేస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

అంగన్‌వాడీ కార్యకర్త రాధ, కాలనీవాసులు పాల్గొన్నారు.

బోథ్‌లో...

బోథ్, జనవరి 26 : బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ సుభాష్‌చందర్, జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి బీ హుస్సేన్, మండల పరిషత్‌లో ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సీఐ భీమేశ్, అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్వో ప్రణయ్, ఐకేపీలో ఏపీఎం మాధవ్, మార్కెట్ కమిటీలో కార్యదర్శి దేవన్న, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ వెంకటేశ్, పంచాయతీ రాజ్‌లో డీఈఈ సిద్ధిఖి, ఐసీడీఎస్‌లో సీడీపీవో సౌందర్య, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో విశ్వామిత్ర, సీహెచ్‌సీలో డాక్టర్ రవీంద్ర ప్రసాద్, పీహెచ్‌సీలో డాక్టర్ నవీన్‌రెడ్డి, జూనియర్ కళాశాల, గురుకుల, ఆదర్శ పాఠశాల, కేజీబీవీలో శంకర్, స్వర్ణలత, ఉమేశ్‌రావు, వలిత జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పాఠశాలల్లో హెచ్ఎంలు, యువజన సంఘాల్లో అధ్యక్షులు జెండాను ఎగురవేశారు.

గుడిహత్నూర్‌లో...

గుడిహత్నూర్, జనవరి 26 : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్, తహసీల్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ భాగ్యలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అరుణ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎంఏవో రేవతి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ బ్రహ్మానంద్, ఎంపీపీ భరత్, ఎంపీటీసీలు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు జమీర్, నాయకులు, యువకులు, అధికారులు పాల్గొన్నారు.

నేరడిగొండలో...

నేరడిగొండ, జనవరి 26 : తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ సంతోష్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రాథోడ్ సజన్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో భూమారెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎంఏవో భాస్కర్, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సద్దాం, పశువైద్య కేంద్రంలో డాక్టర్ సుశీల్, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ సాయన్న, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శబానా తర్నం, అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్వో గణేశ్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ ప్రసాద్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ సాబ్లే కిశోర్‌సింగ్, సాయి చైతన్య డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజ్‌కిరణ్ రెడ్డి, కేజీబీవీలో ప్రత్యేకాధికారి రజిత, నేరడిగొండ జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం పద్మ, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం ఉత్తమ్ జాతీయ జెండాను ఎగురవేశారు.

బజార్‌హత్నూర్‌లో...

బజార్‌హత్నూర్, జనవరి 26 : మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ శంకర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ధారసింగ్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో ప్రమోద్‌రెడ్డి, వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ మేకల వెంకన్న, విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈ, పశువైద్యాశాలలో డాక్టర్ పర్వేజ్ హైమద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.భీంరావ్ గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. అంతేకాకుండా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

ఇంద్రవెల్లిలో..

ఇంద్రవెల్లి, జనవరి 26 : తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సునీల్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పుష్పలత, గ్రంథాలయంలో ఎంపీపీ పోటే శోభాబాయి, ఏఎంసీ కార్యాలయంలో కార్యదర్శి రాజేశ్వర్, పీఏసీఎస్‌లో చైర్మన్ మారుతిపటేల్‌డొంగ్రే, ఇంద్రవెల్లి పీహెచ్‌సీలో డాక్టర్ శ్రీకాంత్, అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్వో సంతోష్, ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ, అంబేద్కర్ చౌక్‌లో సర్పంచ్ కోరెంగా గాంధారి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. మండలంలోని 28 గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎంఏ అమ్జద్, మండల కోఆప్షన్ సభ్యుడు మీర్జా జిలానిబేగ్, డిప్యూటీ తహసీల్దార్ రమేశ్, ఆర్ఐ లక్ష్మణ్, ఎంపీవో సంతోష్‌కుమార్, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీ పడ్వాల్ గోపాల్ సింగ్, నాయకులు పాల్గొన్నారు.

నార్నూర్, గాదిగూడలో..

నార్నూర్, జనవరి 26 : నార్నూర్, గాదిగూడ మండలాల్లోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్లు జాడి రాజాలింగం, విజయనందం, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోలు కావల రమేశ్, ఇన్‌చార్జి ఎంపీడీవో రాథోడ్ గంగాసింగ్, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో రాపెల్లి ఆశన్న, ఐకేపీలో రమేశ్, మాధవి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐలు రవికిరణ్, మహేశ్, ప్రభుత్వ దవాఖానలో డాక్టర్లు రాంబాబు, సంజీవ్‌కుమార్, ప్రవీణ్ కుమార్, ఏకలవ్య, ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ ఉపేందర్, మహేందర్, పంచాయతీల్లో సర్పంచ్‌లు, కేజీబీవీలో ప్రత్యేకాధికారులు ప్రియాంక, హిమబిందు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు కనక మోతుబాయి, ఆడా చంద్రకళ-రాజేశ్వర్, జడ్పీటీసీ మెస్రం గంగుబాయి, వైస్ఎంపీపీ చంద్రశేఖర్, యోగేశ్, సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్ సురేశ్, నాయకులు పాల్గొన్నారు.


ఎదులాపురం : జాతీయ గీతాలాపన చేస్తున్న మాజీమంత్రి, మాజీ ఎంపీ, నాయకులు

ఇచ్చోడలో..

ఇచ్చోడ, జనవరి 26 : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నిమ్మల ప్రీతమ్ రెడ్డి, ఎంపీడీవో రాంప్రసాద్, గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏడీ సుబ్రహ్మణ్యం, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ తుకారాం, పోలీస్ స్టేషన్‌లో సీఐ చంద్రశేఖర్, బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. సన్‌షైన్ పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

సిరికొండలో..

సిరికొండలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీకాంత్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సురేశ్, జడ్పీ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం సునీల్, గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు.

భీంపూర్‌లో..

భీంపూర్, జనవరి 26 : భీంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్ కార్యాలయంలో డీటీ హరీశ్, పీహెచ్‌సీలో వైద్యాధికారి నిఖిల్‌రాజ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లాల్‌సింగ్‌నాయక్, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కన్వీనర్ నాగయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అశోక్ మూడు రంగుల జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, ఎంపీపీ కుడిమెత రత్నప్రభ ,వైస్ఎంపీపీ గడ్డం లస్మన్న, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

తాంసి, తలమడుగులో..

తాంసి, జనవరి 26 : తాంసి, తలమడుగు మండలాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సురకుంటి మంజులా శ్రీధర్ రెడ్డి, జడ్పీటీసీ తాటిపల్లి రాజు, ఎంపీడీవో ఆకుల భూమయ్య, తహసీల్దార్ లక్ష్మి, ఎస్ఐ శివరాం, మండల వ్యవసాయ అధికారి రవీందర్, వైస్ఎంపీపీ ముచ్చ రేఖారఘు, సర్పంచ్‌లు, సీఈవో కేశవ్ పాల్గొన్నారు.

జైనథ్‌లో..

జైనథ్, జనవరి 26 : తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ శ్యాం సుందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గజానన్, మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి మధుకర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పురుషోత్తం, సీఐ కార్యాలయంలో సీఐ కోల నరేశ్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో వివేక్, జడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం లస్మన్న, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ జావిద్, కేజీబీవీలో వీణాకుమారి, పీహెచ్‌సీలో డాక్టర్ నాయనత జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్, జడ్పీటీసీ అరుంధతి, వెంకటరెడ్డి, నాయకులు, సర్పంచ్ దేవన్న, ఎంపీటీసీ సుదర్శన్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌లో..

ఉట్నూర్, జనవరి 26: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్, ఐబీ చౌరస్తాలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్, వినాయకచౌక్‌లో బీజేపీ మండలాధ్యక్షుడు శేఖర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జైవంత్‌రావ్, ఎంపీడీవో తిరుమల జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, జనవరి 26: లక్కారం గ్రామ పంచాయతీలో సర్పంచ్ రాథోడ్ జనార్దన్ జాతీయ జెండా ఎగరవేశారు. ఘన్‌పూర్‌లో పంద్ర లత, బిర్సాయిపేట్‌లో సర్పంచ్ అంకవ్వ, హస్నాపూర్‌లో జాదవ్ ఉపేందర్, మత్తడిగూడలో యశోద, గోండ్‌గూడ(జీ)లో ఆత్రం రాహుల్, నర్సాపూర్(బీ)లో కళావతి, శ్యాంనాయక్‌తండాలో రాథోడ్ ధర్మానాయక్, లక్షెట్టిపేటలో శ్యాంరావ్, కన్నాపూర్‌లో జుగాదిరావ్, పులిమడుగులో సరిత జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే దంతన్‌పల్లి, లక్కారం, బిర్సాయిపేట్, శ్యాంపూర్ ప్రభుత్వ పాఠశాలతో పాటు పీహెచ్‌సీలు, అటవీ శాఖ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు.

గుడిహత్నూర్ : తహసీల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగుర వేస్తున్న నాయబ్ తహసీల్దార్

ఇంద్రవెల్లి: అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న రెవెన్యూ శాఖ అధికారులు

ఇచ్చోడ: వేషధారణలో చిన్నారులు

తాంసిలో..

జైనథ్: తహసీల్ కార్యాలయంలో ..

ఉట్నూర్‌రూరల్: లక్కారంలో..

భీంపూర్: జెండా వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

బజార్‌హత్నూర్ : జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో రాధ

బ్యాండ్ డ్రమ్స్ అందజేత

జైనథ్(బేల), జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బేల మండం చప్రాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆడనేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ సతీశ్ పవార్ రూ.7 వేలు విలువ గల బ్యాండ్ డ్రమ్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంభీర్ ఠాక్రే, బేల మాజీ సర్పంచ్ మస్కే తేజ్‌రావ్, సర్పంచ్ దౌలత్ రావ్, నాయకులు యాసం సతీశ్, షాలిక్ నకతే స్కూల్ చైర్మన్ సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి బీరువా ..

తాంసి, జనవరి 26: కప్పర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయానికి అదే గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల 1997-98 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శుక్రవారం బీరువాను అందజేశారు. గ్రంథాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు వారిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం

నేరడిగొండ, జనవరి 26 : బోథ్‌లోని పరిచయ గార్డెన్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ స్థాయి సమావేశం నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు హాజరుకావాలని కోరారు.

తప్పిపోయిన బాలుడు అప్పగింత

ఇచ్చోడ, జనవరి 26: మండలకేంద్రంలోని నవయువ కాలనీలో నివాసముంటున్న ఆంధ్రకు చెందిన తాపిమేస్త్రి సానాల శ్రీను కుమారుడు సానాల చింటు శుక్రవారం రిపబ్లిక్ డే సందర్భంగా పురవీధుల గుండా తిరుగుతున్న విద్యార్థులతో కలిసి వెళ్లిపోయాడు. ఎంత వెతికినా దొరకకపోవడంతో ఆందోళన చెందారు. ఇంతలో స్థానికుల సహాయంతో పోలీస్ స్టేషన్‌లో బాలుడు ఉన్నాడని తెలపడంతో అక్కడికి వెళ్లి బాలుడిని ఇంటికి తీసుకెళ్లారు. పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, రైటర్ దత్తాత్రి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 26 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మహాతో, డీఈవో ప్రణీత పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

ఉట్నూర్ రూరల్, జనవరి 26: గంగన్నపేట్ గ్రామంలోని పోచమ్మ ఆలయంలో శుక్రవారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లక్కారం, గంగన్నపేట్ గ్రామాల ప్రజలు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పూజారి కిష్టయ్య, భక్తులు పాల్గొన్నారు.

ప్రమోద్‌కు సన్మానం

ప్రమోద్ కుమార్‌ఖత్రిని సన్మానిస్తున్న ఎంపీఐలు, ఏఎంవీఐలు

ఎదులాపురం, జనవరి 26 : గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యక్రమాలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న జీఎస్ఆర్ ట్రావెల్స్ యజమాని ప్రమోద్ కుమార్‌ఖత్రిని శుక్రవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఎంవీఐలు డీ శ్రీనివాస్, రవికుమార్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంవీఐ సంతోష్ రెడ్డి, భిక్షపతి, రామారావు, మహేష్, సురేశ్, కార్యాలయ సూపరింటెండెంట్ రాథోడ్ జయవంత్, డీబీఏ సంజయ్ పాల్గొన్నారు.

ప్రశంసాపత్రం అందుకుంటున్న స్మైల్ సొసైటీ సభ్యులు

ఉత్తమ సేవలకు ప్రశంస

విధి నిర్వహణలో అంకితభావంతో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులకు 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ గౌస్ ఆలం, ట్రైనీ కలెక్టర్ వికాస్ మహాతో ప్రశంసా పత్రాలు అందజేశారు.

-ఎదులాపురం, జనవరి 26

రాథోడ్ జైసింగ్, రిమ్స్ డైరెక్టర్

అబ్దుల్ అజీజ్, బెస్ట్‌ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ

డాక్టర్ ఎస్పీ వంజారి, ప్రొఫెసర్

మెర్సి, లెక్చరర్, రిమ్స్ నర్సింగ్ కళాశాల

ఏ ఉమ, హెడ్‌నర్స్, రిమ్స్ వైద్య కళాశాల

ఎం సాయిచరణ్, ఏఎంవీఐ

సయ్యద్ అహ్మద్ హుస్సేన్

జాదవ్ అనిల్ కుమార్, అగ్నిమాపక శాఖ

మధుసూదన్‌రావు, డీడీ, విజయ డెయిరీ

డీ సాయినాథ్, సీఐ (సీసీఎస్)

ఎల్ శ్రీకాంత్, ఎస్ఐ, సిరికొండ

అత్త ఉల్లా ఖాన్, హెడ్‌కానిస్టేబుల్

ఎం శ్రీనివాస్, కానిస్టేబుల్

శరత్ చంద్ర ప్రసాద్, రూరల్ పీఎస్

గంగారెడ్డి, కానిస్టేబుల్

జీ శ్రీను, కానిస్టేబుల్

పీ పురుషోత్తం, ఏఆర్ కానిస్టేబుల్

జే గణేశ్, హోంగార్డ్

కే నలందప్రియ, ఎలక్షన్ సూపరింటెండెంట్

బొజ్జ శీరిష, బీఎల్ఓ, ఆశకార్యకర్త

కుశావర్ధ, బీఎల్ఓ, అంగన్‌వాడీ కార్యకర్త

వీ సునీత , బీఎల్ఓ సూపర్‌వైజర్

డాక్టర్ పీ డేవిడ్, న్యాయవాది

పీ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్

మహ్మద్ తౌఫిక్, ఏఈవో, పెండల్‌వాడ

చిన్నయ్య, హెచ్‌డబ్ల్యూవో

లక్ష్మి, కుక్, బాలికల వసతిగృహం

అబ్దుల్ కలీం, డీపీవో, మైనార్టీ శాఖ

ఎక్‌బాల్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్

వీ వామన్‌రావు, జూనియర్ అసిస్టెంట్

టీ ప్రణయ్, ఎఫ్ఆర్వో, బోథ్

బీ గణేశ్, ఎఫ్ఆర్వో, నిరిచెల్మ

డాక్టర్ ఇఫత్ సఫ్లైన్, మెడికల్ ఆఫీసర్

ఎల్ దీపక్, ఈఎంటీ 108

ఎం శ్రీనివాస్, ఎంపీడీవో, భీంపూర్

శ్రీనివాస్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్

మహేందర్, పంచాయతీ కార్యదర్శి, మావల